# ప్రకాశం జీవితం నేటి తరాలకు ఆదర్శం

రాజమండ్రి, అక్టోబరు 21 (న్యూస్‌టుడే): ఐదుదశాబ్దాల తెలుగువారి జీవితాలతో పెనవేసుకుపోయి మమేకమైపోయిన ప్రకాశం జీవితాన్ని కళ్ళముందు నిలిపిన 'ప్రజానాయకుడు ప్రకాశం' నాటకం రాజమహేంద్రి పురప్రజలను తన్మయత్వం చెందేలా చేసింది. స్థానిక ఆనం కళాకేంద్రంలో 'రసరంజని' హైదరాబాద్‌వారు శనివారం సాయంత్రం ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఆంధ్రకేసరిగా ప్రసిద్ధుడై, ఆంధ్ర రాష్ట్రానికి ప్రప్రథమ ముఖ్యమంత్రి అయిన ప్రకాశం జీవితంలోని ముఖ్యఘట్టాలకు దృశ్యపరికల్పన ఈ నాటకం. 'ప్రజానాయకుడు ప్రకాశం' నాటకం ఆద్యంతం రక్తికట్టించింది. ప్రకాశం తల్లి సుబ్బమ్మ తనకొడుకుల చదువుల నిమిత్తం బ్రాహ్మణ భోజన హోటల్ పెట్టి ఆ డబ్బుతో ప్రకాశాన్ని శ్రీరాములును ప్రయోజకులను చేయాలనే తపన కళ్ళకు కట్టినట్టు చూపించారు. ప్రకాశానికి నాటకాలపై ఉన్న పిచ్చిని తల్లి మందలించిన తీరు గురువు ఇమ్మానేని హనుమంతరావు బాల్యప్రకాశాన్ని మెచ్చుకున్న తీరు తల్లిప్రేమ, గురువు ఆప్యాయతలు రంగరించి అందించిన ఆ సన్నివేశం ప్రేక్షకుల కరతాళధ్వనులందుకుంది. న్యాయవాది కావాలని ప్రకాశం ఆకాంక్ష, తల్లి మద్దతు, గురువు ప్రోద్బలం దాంతో ప్రకాశం న్యాయవాద విద్యను అభ్యసించి ఇంటికి తిరిగొచ్చిన ప్రకాశాన్ని చూసిన తల్లి సుబ్బమ్మ కళ్ళల్లో కనిపించిన ఆనందభాష్పాలు ప్రేక్షకులను తన్మయత్వానికి గురిచేసింది. ఇంగ్లాండ్ వెళ్ళి బార్‌ఎట్‌లా చదివి వచ్చిన తరువాత కొంతకాలానికి ప్రకాశం తల్లి మరణశయ్యపై ఉండి పలికిన పలుకులు కంటతడిపెట్టించాయి. ప్రకాశానికి తమ్ముళ్ళను జాగ్రత్తగా చూసుకోమని, గురువు హనుమంతరావు నాయుడు కుటుంబం ఎడల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలని చెప్పి తను దాచిన రూ. 800 ప్రజాప్రయోజనార్థం ఖర్చుపెట్టమని పలికి కొడుకు ప్రకాశం చేతిలో మరణించిన వైనం ప్రేక్షకులను దుఃఖంలోకి నెట్టివేసింది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఆ సన్నివేశానికి రోదించారు. సైమన్ కమిషన్ రాక సందర్భంగా జరిగిన కాల్పుల్లో మరణించిన కార్యకర్తను చూడటానికి వెళ్తున్న ప్రకాశాన్ని అడ్డగించిన పోలీసులకు తన గుండెను చూపించి కాల్చుమన్న దృశ్యం నాటి స్వాతంత్ర్య ఉద్యమాన్ని కళ్ళ ముందు నిలిపింది. ఉప్పుసత్యాగ్రహంలో ప్రకాశం పాత్ర మద్రాసు రాష్ట్ర ప్రధానిగా ప్రకాశం సేవలు తదితర అంశాలతో సాగిన 'ప్రజానాయకుడు ప్రకాశం' నాటకం
నాటకాలుపట్ల ప్రజల్లో తగ్గుతున
అనాదరణని తగ్గించాలన్న 'రసర
జని' ఆశయం నెరవేర్చడం
సంస్థవారు కృతకృత్యులయ్యార
సినిమా ఫక్కీలో ఒకే వేదిక
రెండు సన్నివేశాలకు సంబంధి
చిన క్లిప్పింగ్‌లు చూపిస్తూ ఆ
నిక టెక్నాలజీతో ప్రదర్శించిన
నాటకం అందరి మన్నన
అందుకుంది. 50మంది కళాకా
లతో ప్రదర్శించిన ఈ నాటక
ఆనాటి ఉద్యమగీతాలు, దే
భక్తిపూరితమైన పద్యాలు, పాట
ప్రేక్షకుల్లో దేశభక్తిని రెట్టిం
చేయడానికి దోహదపడ్డాయి.
నాటకంలోని ప్రతీపాత్ర సహజ
టనను ప్రదర్శించి ప్రేక్షకుల
మెప్పించారు. ముఖ్యంగా ప్రకా
తల్లి సుబ్బమ్మ పాత్ర, గురు
అయిన ఇమ్మానేని హనుమం
రావు నాయుడు పాత్ర ప్రేక్షకు
మనస్సులపై చెరగని ముద్ర
శాయి. ఈ నాటకం రచయి
దర్శకుడు అయిన ఆచార్య మొద
నాగభూషణశర్మ ఆంధ్రకేస
ప్రకాశం నాటకాన్ని రక్తికట్టిం
డంలో సఫలమయ్యారు. ప
వురు మన్ననలందుకున్నారు.



ప్రజా నాయకుడు ప్రకాశం నాటకంలో ఒక సన్నివేశం